క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : జ్యుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్‌కుమార్, ఎండీ తువుసిఫ్ అలీ, గంగాభవానీ, జనరల్ సెక్రటరీగా రాజేష్, జాయింట్ సెక్రటరీలుగా వీరబ్రహ్మం, ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, కోశాధికారిగా మిర్యాల యాదగిరిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి ఈశ్వరయ్య నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావును కలిశారు.

రియల్ ఎస్టేట్ యూనియన్ కమిటీ..

మోత్కూరు : మోత్కూరు మండల రియల్ ఎస్టేట్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శిగా బండారు వేణు, గౌరవ అధ్యక్షుడిగా గనగాని నరసింహ, పైళ్ల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సమీర్, పురుగుల శ్రీను, కోశాధికారిగా కారుపోతుల వెంకన్న, సహాయ కార్యదర్శులుగా అన్నెపు నరసింహ, దామరోజు సోమలింగాచారి, సలహాదారులుగా జినుకల కనకయ్య, గాదగాని మురళి, పల్లె భిక్షం, ఎర్రోజు యశ్వంత్‌చారి, ఎలిమినేటి నాగరాజు, గజ్జి మల్లేషంలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఇరుకుల్ల వెంకన్న, శ్రీనివాస్‌లు వ్యవహరించారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎస్సై మధుసూదన్ పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల ఎట్టమ్మ, సిద్దులు, మహేందర్ రెడ్డి, మంగయ్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీరేణుక ఎల్లమ్మ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య పాల్గొన్నారు.

22నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో ఈ నెల 22 నుంచి 26వ వరకు బొడ్రాయి, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ అంతటి పద్మారమేష్ తెలిపారు. సోమవారం నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దర్వాజకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మేడి మారయ్య, వెంకటేష్‌ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మా సత్తయ్య, ఉపసర్పంచ్ జిల్లా శ్రీనివాస్, మాజీసర్పంచ్ బోగ శంకరయ్య, వార్డుసభ్యులు వెంకటరమణ, కలమ్మసత్తయ్య, విజయరాజు, వినోద యాదయ్య, లక్ష్మీనారాయణ, సత్తయ్య, బోగ జితేందర్, ధనుంజయ్, పద్మయ్య, మహేష్, లింగయ్య, శ్రవన్, ఆంజనేయులు, నరేష్ పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న వడ్లోజు వెంకటేష్

యాదగిరిగుట్ట: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం వద్ద టీటీడీ లోకల్ అడ్వైజరీ బోర్డు సభ్యుడు, వైఎస్సార్ సీపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.

శ్రమ శక్తి అవార్డులు ప్రదానం

సంస్థాన్ నారాయణపురం: రాష్ట్ర ప్రభుత్వం మేడేను పురస్కరించుకుని కార్మికులకు ఇచ్చే శ్రమశక్తి అవార్డు మండలంలోని లింగవారిగూడెం గ్రామానికి చెందిన మంచికంటి కోటేశ్వర్‌కు లభించింది. సోమవారం హైదారాబాద్‌లోని రవీంద్రభారతిలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఇచ్చే శ్రమ శక్తి అవార్డు మండలంలోని జనగాం గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్‌కె బడేసాబ్‌కు లభించింది. హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో సోమవారం అవార్డును అందుకున్నారు.

ఆలేరురూరల్ : మండలానికి చెందిన పెయింటర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఫంగ కిషన్‌కు శ్రమ శక్తి అవార్డు లభించింది. సోమవారం హైదాబాద్ రవీంద్ర భారతీలో సోమవారం కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

చౌటుప్పల్ : దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీఐ మల్లికార్జున్‌రె రెడ్డి, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన ఎలక్ట్రికల్, పెయింట్స్, ప్లంబర్, టైల్స్ (ఈపీపీటీ) ట్రేడర్స్ కమిటీ ఆవిర్భావ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు మల్లేపల్లి సంజీవరెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, బొంగు జంగయ్య పాల్గొన్నారు.

మళ్లీ ముంచెత్తిన వాన

- జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు



ఆత్మకూరు(ఎం): మొరిపిరాల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. పట్టణంలోని అర్బన్‌కాలనీలో రాచమల్ల శోభ ఇల్లు కూలిపోయింది. పట్టణంలోని డ్రైనేజీలు పొంగిపోర్లాయి, ప్రధాన రహదారులు వరద నీటితో ప్రవహించాయి.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలోని బిక్కేరు వాగు పొంగి ప్రవహిస్తుంది. కాటేపల్లి గ్రామం వద్ద రోడ్డుపై నీరు వెళ్తు రాకపోకలకు అంతరాయం కలిగించింది. చందేపల్లి చెరువు అలుగు పోస్తోంది. చాడ గ్రామంలో రోడ్డు వెంట ఉన్న కరెంట్ తీగలు తెగిపడ్డాయి. ధాన్యం కొనుగోళు కేంద్రాలలో వరి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డు వద్ద రోడ్డు కొట్టుకుపోయి ధాన్యం లారీ దిగబడింది.

బీబీనగర్: మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. బీబీబీనగర్ మండలంలో 77.6 వర్షాపాతం నమోదైంది. మండలంలోని రుద్రదెల్లి వద్ద మూసీ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు.

బొమ్మలరామారం : మండలంలో సోమవారం కురిసిన అకాల వర్షం అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంతో పాటు మర్యాల, నాగినేనిపల్లి, మైలారం, మేడిపల్లి,పీజీ తండాల్లోని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది.దీంతో మండల పరిధిలోని బిక్కేరు వాగు ఉధృతంగాప్రవహిస్తుంది. ఆత్మకూరు(ఎం), పల్లెర్ల, పల్లె పహడ్, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి, కూరెల్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది.

రామన్నపేట : మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా ముసురు కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పలువురి రైతులకు చెందిన ధాన్యం మొలకెత్తింది.



మోటకొండూర్: చాడ గ్రామంలో వర్షానికి నేలవాలిన వరి చేను



అడ్డగూడూరు : చిర్రగూడూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిన వర్షం నీరు

అడ్డగూడూరు : మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి వరి పంటలు నేలవాలాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పండింది. లక్ష్మీదేవికాలవ్లో విద్యుత్ స్తంభం విరిగిపడింది. కొనుగోలు కేంద్రాల్లోన ధాన్యం తడిసింది. చిర్రగూడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయింది.

పొంగిపొర్లుతున్న మూసీ

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలోని జూలూరు-రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ బ్రిడ్జిపై నుంచి వరదనీరు ప్రవహిస్తోంది. గుర్రపుడెక్కా కొట్టుకొచ్చి జూలూరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహానికి అడ్డంకిగా మారడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలు వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. పెద్దరావులపల్లి వద్ద మూసీ పొటెత్తింది.

168 ఎకరాలలో పంట నష్టం..

మండల వ్యాప్తంగా 168 ఎకరాలలో వరిపంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశామని మండల వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్ తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా నేల కొరిగిన, నష్టపోయిన పంటలను పరిశీలించారు. అలాగే వరుసగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పాక్షికంగా తడిసింది. మండలంలో 53.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని అధికారులు తెలిపారు.

వలిగొండ : హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి మండలంలోని సంగం సమీపంలో ఉన్న మూసీ వంతెనపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నాగిరెడ్డిపల్లి నుంచి చౌటుప్పల్ కు వెళ్లే ప్రయాణికులు వలిగొండ మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది.



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్‌లో నేలవాలిన వరిచేను



అడ్డగూడూరు : ఈదురుగాలులకు లక్ష్మీదేవికాల్వలో కూలిన విద్యుత్ స్తంభం



రామన్నపేట : కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం

మాధవరెడ్డి సేవలు మరువలేనివి



చౌటుప్పల్ : మాధవ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : దివంగత హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాధవరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, రాజ్యలక్ష్మీస్వామి, లింగస్వామి, నర్సింహ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎండి.వహీద్, నల్ల పర్వతాలు, మారగోని అశోక్, తడక కోటేశ్వర్, ఎడ్ల రాంరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు. దండుమల్కాపురం గ్రామంలో వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాలు, వెంకట్‌రెడ్డి, భిక్షపతి, ఈశ్వర్, సాయి, లింగస్వామి, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పట్టణ కేంద్రం, దేశ్‌ముఖి, కొత్తగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న మాధవరెడ్డి విగ్రహానికి ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంద్రియాల గ్రామంలో మాధవరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, చంద్రంయాదవ్, కౌన్సిలర్ మల్లారెడ్డి, శ్రీశైలం, మాధవరెడ్డి, బాలనర్సింహ, మల్లేశ్, పాండు, కరుణాకర్‌రెడ్డి, శశాంక్ పాల్గొన్నారు.

భువనగిరి: దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

భువనగిరి : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. మండలంలోని నందనం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అంజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, సిద్ధిరాజ్, శివకుమార్, శ్రీకాంత్, దానయ్య, కృష్ణ, ముత్యం, ప్రకాష్ పాల్గొన్నారు.

వలిగొండ : ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆరూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అరూర్ పీఏసీఎస్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. గురునాథ్ పెళ్లిలోని రాము నిబండ వద్ద దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య పరిశీలించారు. కార్యక్రమంలో నర్సింహ రెడ్డి, నరసింహ, దానయ్య, చెమ్మయ్య, ఎట్టయ్య , పరమేష్, కొండల్ రెడ్డి, సాయి రెడ్డి, భాస్కర్, స్వామి, రమేష్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

యాదగిరిగుట్ట: నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఎస్టీ అంటే గొంగిడి ట్యాక్స్ అని భట్టి విక్రమార్కతో స్థానిక కాంగ్రెస్ నాయకులు పలకించారన్నారు. భట్టి విక్రమార్క పక్కన ఉన్నవారే పెద్ద భూ కబ్జాదారులు అన్నారు. విప్ సునీతపై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ సైనికులు గ్రామాల్లో తిరగనివ్వరన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్ తాళ్ళపల్లి నాగరాజు, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, బూడిద అయిలయ్య, గంజి సూర్యనారాయణ, గడ్డం చంద్రంగౌడ్, శివకుమార్, నవీన్ ఠాగూర్, లకాన్ తదితరులున్నారు.

కొనసాగుతున్న జూనియర్ కార్యదర్శుల సమ్మె



చౌటుప్పల్ : సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోత్కుపల్లి రాజు, నవీన్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్, గాంధీ, రాజమహేందర్ రెడ్డి, పవన్, గుజ్జ ఉమేష్, చక్రిధర్, సిద్దు, నజీర్, సంపత్, లక్ష్మణ్, స్వర్ణ, మమత, మౌనిక పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు సర్పంచ్‌లు కోల సత్తయ్య, దయ్యాల రాజు, జామ యాదయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, సర్పంచులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పరమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ నాయక్, నర్సింహ, నరేశ్, సుభాష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, సురేష్, విజయ్‌కుమార్, బాలకృష్ణ, రాజేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, మత్స్యగిరి, లచ్చిరాంనాయక్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సోమవారం చొల్లరామారం సర్పంచ్ జోజి మద్దుతు తెలిపారు. సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు లింగాల మధుసూదన్ రెడ్డి, కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, మండల అధ్యక్షుడు ఇస్మాయిల్, నరేష్, వెంకటేష్, శ్రీశైలం , వెంకటేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఎంపీడీఓ ముగ్గులు వేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,శివ, సురేశ్,హుస్సేన్,చంద్రమౌళి,రమేష్ శ్రీశైలం,విజయ్ ,మౌనిక, సుప్రియ పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేస్తూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అనంతుల రామచంద్రయ్య, యేసోబు, కొముర‌య్య, సీమోన్, శ్రీనివాస్, హరిశ్చంద్ర , శ్రీనివాసాచారి, రాజు, బాలలక్ష్మి, విజయ, సరిత, డి.రాజు, సైదులు, రమేష్, నూరోద్దిన్, మధు, మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

బీబీనగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మద్దతు తెలిపారు.

బొమ్మలరామారం : మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను కలిసి తమ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,పోలగాని వెంకటేష్ గౌడ్, గణేష్, కుషంగల భాను,హాస్‌మాన్ ఉన్నారు.

తుర్కపల్లి: మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాస్, మధు,సాయికుమార్, అల్తాఫ్, సందీప్‌రెడి, సోమేశ్‌నాయక్, వెంకటేశ్, నాగరాజు, అరుణ్‌కుమార్, బాలరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి

రామన్నపేట : ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పల్లివాడ గ్రామానికి చెందిన గడ్డం యాదగిరిని నియామిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు సంబంధించిన హక్కుల సాధనకోసం రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు.

రోడ్డు వేయాలని కలెక్టర్‌కు వినతి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామం పరిధి నుంచి కుమ్మరిగూడెం, యసోజిగూడెం, బాహుపేట నుండి పెద్దకందుకూరు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఎంపీపీ చీర శ్రీశైలం సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, కుండె పద్మ, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పెద్దకందుకూరు సర్పంచ్ బీమగాని రాములు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రాన్ని అందజేశారు.

వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో గల శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్, ఎంపీటీసీ అనితా ఈశ్వర్ గౌడ్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పాముల పర్తి రాంబ్రహ్మం, పులిమామిడి శ్రీనివాస చారి, భాస్కర చారి, విఠల్, కుర్మిండ్ల శ్రీనివాస్ గౌడ్, పాముల పర్తి నరేష్ చారి,సంగి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మే డే వేడుకలు

జిల్లావ్యాప్తంగా మే డే వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. పలు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్ వర్క్



చౌటుప్పల్ : జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



భువనగిరిటౌన్: సీపీఐ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న గోద శ్రీరాములు



బీబీనగర్ : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



భూదాన్‌పోచంపల్లి : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



మోటకొండూర్: మే డే వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు



ఆత్మకూరు(ఎం) : కార్మిక జెండాను ఎగురవేస్తున్న ఆటో యూనియన్ నాయకులు



ఆలేరురూరల్ : మే డే వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



అడ్డగూడూరులో..



తుర్కపల్లిలో..



బొమ్మలరామారంలో..



వలిగొండ : జెండావిష్కరిస్తున్న సీపీఎం నాయకులు



భువనగిరిటౌన్: జెండా ఎగురవేస్తున్న కోమటిరెడ్డి చంద్రారెడ్డి



యాదగిరిగుట్ట : సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



రాజాపేటలో..



గుండాలలో..



సంస్థాన్ నారాయణపురం: కొర్రతండాలో..



మోత్కూరు : దాచారంలో..



యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



రామన్నపేటలో..